GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 231 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 15-02-2025 | పేజీలు : 3

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



## కేంద్ర ప్రభుత్వఉత్తర్వులు జారీ

## 9న రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా

**టి మీడియా, ఫిబ్రవరి 13 ,ఢిల్లీబ్యూరో :**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. అంతకుముందు ఫిబ్రవరి 9న రాష్ట్ర ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే.. కేంద్ర ప్రభుత్వం మణిపూర్ లో రాష్ట్రపతి పాలన విధిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.. మణిపూర్ రాష్ట్రంలో దాదాపు రెండు సంవత్సరాలుగా హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి.మైతీ, కుకీ తెగల మధ్య మొదలైన ఘర్షణతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అట్టుడుకుతోంది. ఇప్పటికీ.. రావణ కాష్టంలా రగులుతూనే ఉంది. ఈ క్రమంలోనే.. బిరేన్ సింగ్ ఇటీవల రాజీనామా చేశారు. ఈ విషయంతో పాటు ఇతర అంశాలకు సంబంధించి కూడా ఆయనపై విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే బిరేన్ సింగ్ రాజీనామా చేయడం.. ఆ తర్వాత.. రాష్ట్రపతి పాలన విధించనున్నట్లు చర్చ జరిగింది. అనుకున్నట్లుగానే కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) ప్రకారం రాష్ట్ర అసెంబ్లీలు చివరిసారిగా సమావేశమైన ఆరు నెలల్లోపు సమావేశమవ్వాలి. మణిపూర్‌లో చివరి అసెంబ్లీ సమావేశం ఆగస్టు 12, 2024న జరిగింది.. దీనితో బుధవారం తదుపరి సమావేశానికి గడువు విధించారు. అయితే, ఆదివారం ముఖ్యమంత్రి ఎన్ బిరెన్ సింగ్ రాజీనామా చేయడంతో, సోమవారం ప్రారంభం కావాల్సిన బడ్జెట్ సమావేశాన్ని గవర్నర్ అజయ్ భల్లా రద్దు చేశారు. సీఎం రాజీనామా తర్వాత.. రాష్ట్రంలో ఏ పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు రాలేదు..

**10 నుండి అసెంబ్లీ సమావేశాలు**

మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 10 నుండి ప్రారంభం కావాల్సి ఉంది. ఈ అసెంబ్లీ సమావేశంలో బిరేన్ సింగ్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకురావడానికి కాంగ్రెస్ సిద్ధమవుతున్న సమయంలో.. బీరెన్‌సింగ్‌పై సొంత ఎమ్మెల్యేలే తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేజారిపోవడంతో తన పదవికి రాజీనామా చేశారు బీరెన్‌సింగ్..

**రాష్ట్రపతి పాలన ప్రభావం..**

ఏదైనా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినప్పుడు, ఆ రాష్ట్ర పాలనలో అనేక మార్పులు జరుగుతాయి. రాష్ట్ర పరిపాలన రాష్ట్రపతి నియంత్రణలోకి వస్తుంది. రాష్ట్రపతి తన ప్రతినిధిగా, పరిపాలనను నడిపించే బాధ్యతను గవర్నర్‌కు అప్పగిస్తారు..

**రాష్ట్ర చట్టాలపై దాని ప్రభావం ఏమిటి?..**

సాధారణంగా రాష్ట్ర అసెంబ్లీలు చట్టాలు చేస్తాయి. కానీ, రాష్ట్రపతి పాలన సమయంలో, పార్లమెంటు రాష్ట్ర చట్టాలను రూపొందిస్తుంది. సమావేశాలు జరగకపోతే రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయవచ్చు. రాష్ట్రపతి పాలన గరిష్టంగా 6 నెలల పాటు విధించబడుతుంది. కానీ, దీనిని 3 సంవత్సరాల వరకు కూడా పొడిగించవచ్చు. దీనికి పార్లమెంటు అనుమతి అవసరం.

**ఏ పరిస్థితులలో రాష్ట్రపతి పాలన విధిస్తారు..**

ఏ రాష్ట్రంలోనైనా రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను పాటించలేనప్పుడు రాష్ట్రపతి పాలన విధిస్తారు.. శాంతిభద్రతలు విఫలమైతే ఆ రాష్ట్రంలో కూడా రాష్ట్రపతి పాలన విధిస్తారు.. అంతేకాకుండా, ప్రభుత్వం మైనారిటీలోకి వచ్చి స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయలేనప్పుడు రాష్ట్రపతి పాలన విధిస్తారు. ఇది కాకుండా, అవినీతి, తిరుగుబాటు, విపత్తు లేదా ఇతర కారణాల వల్ల ప్రభుత్వం విఫలమైతే రాష్ట్రపతి పాలన విధిస్తారు.అయితే.. రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉందని వస్తున్న వార్తల మధ్య, గవర్నర్ అజయ్ కుమార్ భల్లా గురువారం సీనియర్ భద్రతా అధికారులతో కీలకమైన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. రాష్ట్రపతి పాలన అనంతరం తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై చర్చలు జరిపారు.

## లోక్‌సభలో...

# కొత్త ఆదాయపు పన్ను బిల్లు

**విపక్షాలు వాకౌట్**
**మార్చి 10కి సభ వాయిదా**

**టి మీడియా, ఫిబ్రవరి 13 ,ఢిల్లీబ్యూరో :**

నూతన ఆదాయపు పన్ను బిల్లు-2025'ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును లోక్‌సభ సెలెక్ట్ కమిటీకి సిఫార్సు చేయాలని స్పీకర్ ఓం బిర్లాను నిర్మల కోరారు. లోక్‌సభ సెలెక్ట్ కమిటీ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సభ్యుల వివరాలు, దాని పనితీరుకు సంబంధించిన మార్గదర్శకాలను పరిశీలించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

### విపక్ష సభ్యులు వాకౌట్

ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ విపక్ష పార్టీల సభ్యులు నినాదాలు చేశారు. వారు నినాదాలు చేస్తుండగానే, బిల్లును ప్రవేశపెట్టే తీర్మానానికి లోక్‌సభలోని మెజారిటీ సభ్యుల నుంచి స్పీకర్ ఆమోదాన్ని పొందారు. అనంతరం విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ గందరగోళం నడుమ లోక్‌సభ సమావేశాలను మార్చి 10వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. నూతన ఆదాయపు పన్ను బిల్లును లోక్‌సభ సెలెక్ట్ కమిటీ సమీక్షించి, దాని నివేదికను తదుపరి లోక్‌సభ సమావేశాల్లో మొదటి రోజున స్పీకర్‌కు సమర్పించనున్నారు. ఇక సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఛైర్మన్, బీజేపీ



ఎంపీ జగదాంబికా పాల్ వక్ఫ్ సవరణ బిల్లుపై తాము రూపొందించిన నివేదికను లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

### 2026 ఏప్రిల్ నుంచి అమల్లోకి ?

'నూతన ఆదాయపు పన్ను బిల్లు-2025'ను లోక్‌సభలో ప్రవేశపెట్టడం వల్ల, 60 ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చిన 'ఆదాయపు పన్ను చట్టం-1961' స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చే దిశగా ముందడుగు పడింది. నూతన చట్టాన్ని 'ఆదాయపు పన్ను చట్టం 2025' అని పిలువనున్నారు. దీన్ని 2026 సంవత్సరం ఏప్రిల్ నుంచి అమల్లోకి తెచ్చే అవకాశం ఉంది. పన్ను చట్టాలను ప్రతీ ఒక్కరు సులభంగా చదివి, అర్థం చేసుకులా సరళమైన భాషలో నూతన ఆదాయపు పన్ను బిల్లుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టంలో ఉన్న 'మదింపు సంవత్సరం' (అసెస్‌మెంట్ ఈయర్), గత సంవత్సరం (ప్రీవియస్ ఈయర్) లాంటి పదాలను తొలగించి, వాటి స్థానంలో ట్యాక్స్ ఈయర్ (పన్ను సంవత్సరం) అనే పదాన్ని చేర్చారు.

# ఏఐ హబ్‌గా మారనున్న హైదరాబాద్

## ప్రభుత్వంతో గూగుల్, మైక్రోసాఫ్ట్ ఎంఓయూలు


**టి మీడియా, ఫిబ్రవరి 13 , హైదరాబాద్ బ్యూరో :**

ఐటీ పరంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్ త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?లోనూ దూసుకుపోనుంది. రాబోయే రోజుల్లో ఎంతో కీలకం కానున్న ఏఐ సాంకేతికను అభివృద్ధి పరిచే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి రెండు అంతర్జాతీయ సంస్థలు తమ సహకారం అందించేందుకు ముందుకు వచ్చాయి.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ఏఐ సిటీలో భాగస్వామ్యం కావడానికి రెండు ప్రతిష్టాత్మక సంస్థలు ముందుకొచ్చాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. టెక్ దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, గూగుల్ సంస్థలు హైదరాబాద్?లో తమ ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ ప్రతినిధుల బృందం వేర్వేరుగా ఎంఓయూలు కుదుర్చుకున్నాయి.

### హైదరాబాద్‌లో గూగుల్ ఏఐ కేంద్రం :

హైదరాబాద్ సిటీలో ఏఐ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు గూగుల్ ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. టీహబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్? రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో గూగుల్ ప్రతినిధులు ఎంఓయూ కుదుర్చుకున్నారు. కృత్రిమ మేధ అంకుర పరిశ్రమలకు గూగుల్ తోడ్పాటునందించనుంది. విద్య, వ్యవసాయం, రవాణా రంగం, ప్రభుత్వ డిజిటల్ కార్యకలాపాలకు గూగుల్ ఏఐ కేంద్రం సహకరిస్తుందని ఆ







సంస్థ ప్రతినిధులు తెలిపారు.

### మైక్రోసాఫ్ట్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్

మరోవైపు హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైదర్శాబాద్?ను ఐటీ హబ్‌గా మార్చడంలో మైక్రోసాఫ్ట్ సహకారాన్ని సీఎం కొనియాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు సంస్థ ప్రతినిధులతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.అంతర్జాతీయ స్థాయి కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్‌లు ఏఐ సిటీలో కృత్రిమ మేధ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావడంతో వాటిని ఆదర్శంగా తీసుకొన్ని అంకుర పరిశ్రమలతో పాటు ఇతర పెద్ద కంపెనీలు పెట్టుబడులకు ముందుకు వస్తాయని ప్రభుత్వం ఆశాభావంతో ఉంది.



# కిలోల కొద్దీ కుళ్లిన చికెన్

**బార్లకు సరఫరా**

**టి మీడియా, ఫిబ్రవరి 13 , హైదరాబాద్ బ్యూరో :**

సికింద్రాబాద్ బేగంపేట్‌లోని అన్నానగర్‌లో పలు చికెన్ సెంటర్లపై ఆహారభద్రత, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకుల ఏకంగా 600 కిలోల కుళ్లిన చికెన్‌ను నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పూర్తిగా కుళ్లి పాడైపోయిన స్థితిలో ఉన్న చికెన్‌ను విక్రయించి లాభాలు సంపాదిస్తున్నారని వెల్లడించారు.

తక్కువ ధరలకే మద్యం షాపులకు సరఫరా ఎస్ఎస్ఎస్, రవి చికెన్ దుకాణాలలో కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచిన 600 కిలోల చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రెండు మూడు నెలల పాటు నిల్వ ఉంచిన కోళ్ల మాంసాన్ని అతి తక్కువ ధరలకే సమీపంలోని మద్యం దుకాణాలు, బార్లకు విక్రయిస్తున్నారని అధికారులు తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించిన ఆహారభద్రత, టాస్క్?ఫోర్స్ అధికారులు పాడైపోయిన మాంసాన్ని గుర్తించి సీజ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే బర్డ్ ఫ్లూ వ్యాధి విస్తరిస్తున్న నేపథ్యంలో కుళ్లిన చికెన్ విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# చైన్ ఆఫ్ ట్యాంక్‌గా తిరుపతి

## పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు

**టీ మీడియా, ఫిబ్రవరి 13,అమరావతి :**

రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారును ఆదేశించారు. సచివాలయంలో పర్యాటక శాఖపై సీఎం సమీక్ష చేపట్టారు. సమావేశానికి ఆ శాఖ మంత్రి కందుల దుర్గేష్, అధికారులు హాజరయ్యారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా వివిధ ప్రణాళికలపై సీఎం చర్చించారు. వివిధ ప్రాంతాల్లో హెూటల్ గదుల నిర్మాణం, పీపీపీ ప్రాతిపదికన ప్రాజెక్టులు చేపట్టే అంశంపై సీఎం సమీక్షించారు. కేంద్ర పథకాలను సమన్వయం చేసుకుని రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్?లను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబు ఆదేశించారు.పర్యాటక రంగంలో 20 శాతం వృద్ధిరేటు ఉండాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ ప్రాజెక్టులు అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేయాలని ఎన్ఆర్ఐల భాగస్వామ్యంతో హెూమ్ స్టేల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యాటకులకు మండువా లోగిళ్లు అందుబాటులోకి తేవాలని అలానే సీ ప్లేన్, హెలీ టూరిజం ప్రాజెక్టులను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. మెగా ప్రాజెక్టుగా శ్రీశైలం అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. తిరుపతి, విశాఖ, అమరావతి, శ్రీశైలం, రాజమహేంద్రవరంలో టూరిజం హబ్స్ ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు.దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా బీచ్, క్రూయిజ్ టూరిజం అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో టూరిజం ఐల్యాండ్‌ల అభివృద్ధికి నిర్ణయించినట్లు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాల్లో హెూటళ్లు ఏర్పాటు చేయాలని ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అరకు, లంబసింగి, గండికోట, సూర్యలంక, రాజమండ్రి, బ్రిడ్జిలంకలో రాణ్ ఆఫ్ కచ్ తరహాలో టెంట్ సిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చేనేత హస్తకళలతో పాటు అరకు కాఫీకి ప్రాచుర్యం కల్పించేలా కెఫేల ఏర్పాటు చేయాలని సూచించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో ఉన్న శిల్పారామాల్లో ఆడిటోరియంలు నిర్మించాలని ఆదేశించారు.రాజధాని సమీపంలోని ఉండవల్లి, సీతానగరం, తాడేపల్లి పరిసర ప్రాంతాల్లోని కొండలపై ట్రెక్కింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తిరుపతిని చైన్ ఆఫ్ ట్యాంక్?గా, వైజాగ్?ను సిటీ ఆఫ్ బీచెస్?గా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. కేంద్ర సహకారంతో చేపట్టే అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ బుక్?ను సీఎం చంద్రబాబు విడుదల చేశారు.



# అట్రాసిటీ కేసులో వల్లభనేని వంశీ అరెస్టు

• బెదిరింపులు, దాడులు వంశీపై ఆరోపణలు



**టి మీడియా, ఫిబ్రవరి 13 ,విజయవాడ :**
గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ రాయదుర్గంలోని మైహోం భుజాలో ఉన్న ఆయన్ని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో అరెస్టు చేసి విజయవాడ భవానీపురం పీఎస్‌కు తరలించిన పోలీసులు అక్కడ నుంచి మరో వాహనంలో వంశీని కృష్ణలంక పీఎస్‌కు తరలించారు. గన్నవరం టీడీపీ ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా చేస్తున్న సత్యవర్ధన్‌ను బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని వంశీపై ఫిర్యాదు నమోదైంది. దీంతో కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కింద వంశీని అరెస్టు చేశారు.వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేసి విజయవాడకు తీసుకొస్తున్న సమయంలో చిల్లకల్లు టోల్‌గేట్ వద్ద జగ్గయ్యపేట వైఎస్సార్సీపీ ఇంఛార్జి తన్నీరు నాగేశ్వరరావు, ఆ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. దీంతో నందిగామ వద్ద వంశీ భార్య ప్రయాణిస్తున్న వాహనాన్ని పోలీసులు ఆపి ఆమె వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. వల్లభనేని వంశీ భార్యతో పాటు ఓ మహిళా కానిస్టేబుల్ ఉంది. పోలీస్ ఎస్కార్ట్ తో ఆమెను హైదరాబాదుకు పంపించారు.ట్విస్ట్ మీద ట్విస్టు తో గన్నవరం పార్టీ కార్యాలయం పై దాడి కేసు లో సీన్ రివర్స్ అయింది. ఫలితంగా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. ఉదయం హైదరాబాద్ రాయదుర్గంలోని వంశీ నివాసంలో అరెస్ట్ చేసే సమయంలో నాటకీయ పరిణామాలు జరిగాయి. రాయదుర్గం సమీపంలోని అపార్ట్‌మెంట్‌లో వంశీ ఉన్నారని తెలుసుకుని విజయవాడ పటమట పోలీసులు అక్కడికి చేరుకున్నారు. వంశీ ఉండే ఫ్లాట్‌లోకి వెళ్లి అరెస్ట్ విషయాన్ని ఆయనకు తెల్లవారుజామున ఐదున్నర గంటలకు సమాచారం ఇచ్చారు. ఎందుకు అరెస్టు చేస్తున్నారంటూ కొద్దిసేపు పోలీసులతో ఆయన వాదనకు దిగారు. గన్నవరం కేసులో కోర్టు తనకు ముందస్తు బెయిల్ ఇచ్చిందన్న విషయాన్ని ఆయన పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.దాడి కేసులో కాదు మిమ్మల్ని ఎస్సీ, ఎస్టీ కేసులో అరెస్టు చేస్తున్నామంటూ అరెస్టు వారెంట్ చూపారు. గన్నవరం తెలుగుదేశం కార్యాలయ ఉద్యోగి సత్యవర్ధన్‌ను బెదిరించిన కేసు మీ నమోదైందని మాతో రావలంటూ వంశీకి పోలీసులు స్పష్టం చేశారు. దీంతో డ్రెస్ మార్చుకుని వస్తానని చెప్పడంతో పోలీసులు అంగీకరించారు. డ్రెస్ మార్చుకుని వస్తానన్న వంశీ చాలాసేపటివరకు బయటకు రాలేదని తెలుస్తోంది. ఈలోపు అరెస్ట్ చేసేందుకు పోలీసులు వచ్చారనే విషయాన్ని కొందరు వైఎస్సార్సీపీ నాయకులు, అనుచరులకు వంశీ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు గంట సేపు ఆయన బెడ్ రూమ్ నుంచి బయటకు రాలేదు. వంశీ అరెస్టు సమాచారాన్ని ఏపీ పోలీసులు ముందస్తుగానే రాయదుర్గం పీఎస్‌కు సమాచారం ఇచ్చారు. వంశీపై ఉన్న కేసు వివరాలను రాయదుర్గం పోలీసులకు తెలిపారు. అనంతరం వంశీని అరెస్టు చేసి విజయవాడకు తరలించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

• జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**టీ మీడియా, ఫిబ్రవరి 13, వనపర్తి బ్యూరో :**
హైడ్ క్రాఫ్ట్ ఏదైతే చేతివృత్తుల వారి నైపుణ్య అయినా హ్యాండ్ క్రాఫ్ట్ హైదరాబాద్, వనపర్తి జిల్లా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకారులకు సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం గురువారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి గుడిలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల స్వర్ణకారుల ప్రభుత్వంగా ఉండాలని ఎస్పీ అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా బ్యాంకు, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా, ఫేస్బుక్, ఫోన్ కాల్స్, వాట్సాప్, లింకులు పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ వ్యక్తిగత సమాచారంతో సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడు తున్నారని అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు అన్నారు వ్యక్తిగత సమాచారం చోరీ చేయడం నష్టాలు కలిగించడం వంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు. అంతేకాక రోజువారి వాడే మొబైల్స్ లో ల్యాప్టాప్ల ద్వారా మన డేటాని హ్యాక్ చేసి పలు రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటానికి డైజెషన్ ఫౌండేషన్, గూగుల్ సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ బ్రహ్మాచారి , వనిత జ్యోతి అధ్యక్షురాలు ఏకే ఖమర్ రహమన్ సర్ణ స్వర్ణకార సంఘాల ప్రతినిధులు స్వర్ణకారులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులతోసమీక్ష

• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**టీ మీడియా, ఫిబ్రవరి 13, వనపర్తి బ్యూరో :**
జిల్లా ఆరోగ్యశాఖ సమావేశం మందిరం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని అందరు వైద్యాధికారులను అన్ని ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్షించడం జరిగింది. మిషన్ మధుమేహ కార్యక్రమంలో స్క్రీనింగ్ చేసిన ప్రతి ఒక్కరిని ఆన్లైన్లో అప్డేట్ చేయాలని, గుర్తించిన అనుమానితుల నుండి రక్తనమూనాలు సేకరించి వారికి రోగ నిర్ధారణ చేసి ట్రీట్మెంట్ మొదలుపెట్టాలని ఆ వివరాలన్నిటిని మిషన్ మధుమేహ సైట్ నందు అప్డేట్ చేయాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా ఎన్సిడి కార్యక్రమం నందు ఫాలోఅప్స్ 100% చేయాలని ప్రతి ఒక్కరికి ఆబా కార్డు జనరేట్ చేయాలని సూచించడం జరిగింది. సబ్ సెంటర్ స్థాయిలో ఈ సంజీవిని కాల్స్ , టెలి మానస్ కాల్స్ ఇంప్రూవ్ చేయాలని మనకి సూచించడం జరిగింది. జన ఆరోగ్య సమితి సమావేశాన్ని నిర్వహించి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంకు అవసరమైన వస్తువులను సమకూర్చుకొని వాటి వివరాలను జిల్లాకు సమర్పించాలని ఆదేశించడం జరిగింది. ఈ సమీక్ష కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా.రాకేష్ రెడ్డి, జిల్లా ఎన్సిడీ కోఆర్డినేటర్లు మహేశ్వర చారి, శ్రీనివాస కొండ , జిల్లా డాటా మేనేజర్ లు వెంకట కృష్ణారెడ్డి , అశోక్ కుమార్ పాల్గొనడం జరిగింది.



## కురుమూర్తిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**టీ మీడియా ,ఫిబ్రవరి 13 ,చిన్న చింతకుంట:**
దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలంలోని శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకున్న నాగర్కర్నూల్ ఎమ్మెల్యే దంపతులు కూచకుల్ల రాజేశ్వర్ రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి అర్చకులు, ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి గారు ఘనంగా స్వాగతం పలికిన రు. తధానంతరం వారికి అర్చన చేసి శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి పాలకమండలి సభ్యులు భాస్కర చారి, కమలాకర్ ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.



## చిలుకూరు బాలాజీ అర్చకునికి సంఘీభావం తెలిపిన బ్రాహ్మణ నేతలు

**టీ మీడియా ,ఫిబ్రవరి 13 ,ఆత్మకూర్ :**
రాష్ట్రవ్యాప్తంగా సంచలనం జరిగినటువంటి చిలుకూరి బాలాజీ అర్చకుడు శ్రీ రంగరాజన్ దాడిని నిరసిస్తూ నేడు చిలుకూరు బాలాజీ అర్చకులు రంగరాజన్ ను ప్రత్యేకంగా చిలుకూరిలోని వారి నివాసం నందు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ధూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ సారధ్యంలో అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున కలిసి వారికి సంఘీభావం తెలపడం జరిగింది.కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు పీవీలక్ష్మీకాంతాచార్యులు, జిల్లా సలహాదారులు శ్రీహరి, ఆచార్య జిల్లా కోశాధికారి శ్రీధర్ జోషి, జిల్లా సభ్యులు జూరాల రవి, అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహం ఊరేగింపు

• పాల్గొన్న ఐక్యవేదిక

**టీ మీడియా, ఫిబ్రవరి 13, వనపర్తి బ్యూరో :**
శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహం, కళశాలలకు పూజలు చేసిన వనపర్తి జిల్లా యాదవ సంఘం గౌరవ సలహాదారుడు, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్. బుధవారం కొత్తకోట పట్టణంలో శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఊరేగింపులో పాల్గొన్న వనపర్తి ఐక్యవేదిక. శ్రీకృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవాలయము ఉత్సవ విగ్రహం , కలశాలలను కొత్తకోట పట్టణంలోని రాఘవేంద్ర టెంపుల్ దగ్గర నుండి దేవాలయంకు తీసుకు వచ్చే సన్నాహాల్లో భారీ ఎత్తున ఊరేగింపుగా మేళ తాళాలతో, భజనలు, చిన్నారుల, మహిళల కోలాటాలతో, శ్రీకృష్ణ ఆలయానికి బయలుదేరిన భక్తులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, ఊరి పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీశైలం గౌడ్‌ని కలిసిన మున్సిపల్ నూతన కమిషనర్

**టీ మీడియా, ఫిబ్రవరి 13,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కమిషనర్ కి శుభాకాంక్షలు తెలియజేసి విధి నిర్వహణలో ప్రజలకు మరియు కొంపల్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.

## ఆస్తుల రక్షణకు సీసీ కెమెరాలు అత్యవసరం

**ఈ మీడియా ,ఫిబ్రవరి 13 ,ఆత్మకూరు :**



ఆత్మకూరు మండలం తిప్పడంపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో 14 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి గాను 2,37,500/- (రెండు లక్షల ముప్పై ఏడు వేల ఐదువందల రూపాయలు) చందాలు వసూలు చేసి సీసీ కెమెరాల టెక్నీషియన్ కు అందజేయడం జరిగింది. త్వరలోనే తిప్పడంపల్లి గ్రామంలో 14 సీసీ కెమెరాలు జూరాల గ్రామంలో 10 సీసీ కెమెరాలు ( 30 వేల రూపాయలు) , మోట్లంపల్లి గ్రామంలో 10 సీసీ కెమెరాలు (50వేల రూపాయలు) ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆత్మకూరు ఎస్సై నరేందర్ తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బుచ్చన్న , సర్పంచ్ నాగన్న,జూరాలపరమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్ సింగ్, హరినాథ్, విష్ణువర్ధన్ రెడ్డి,బాలరాజు, దశరథ్ ఆంజనేయులు, ప్రహ్లాద్ మరియు ఆత్మకూరు పోలీస్ సిబ్బంది హరికృష్ణ, నరసింహ పాల్గొన్నారు

# బీసీ పొలిటికల్ జేఏసీ విజ్ఞప్తికి స్పందించిన సిఎం

• బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**టీ మీడియా, ఫిబ్రవరి 13, వనపర్తి బ్యూరో :**



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీలకు విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించే విషయంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం మదనాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మహేందర్ నాయుడుతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో పెడతామని, శాసనసభ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అఖిలపక్ష ప్రతినిధి బృందం ఢిల్లీకి వెళ్లి ప్రధానితోపాటు అన్ని పార్టీల నేతలను కలిసి పార్లమెంటులో బిల్లు పాస్ చేయించేందుకు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలను కూడగట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయం మన్నారు.బీసీలకు చట్టపరమైన రిజర్వేషన్లు వచ్చేదాకా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయవద్దని బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఏసి చేసిన విజ్ఞప్తికి స్పందించిన ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు నిర్వహిస్తామని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని, బీసీల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.సమగ్ర కుల సర్వేలో ఇప్పటివరకు పాల్గొనని ప్రజలకు మరోసారి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం మన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతివ్వాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న, గౌడ సంఘం మండల అధ్యక్షులు అక్కల మహదేవన్ గౌడ్, నాయకులు సంపత్ కుమార్, రాఘవేందర్, కృష్ణయ్య, సాయిబాబా, శ్రవణ్, బత్తుల జితేందర్, దేవర శివ, గౌతమ్ శంకర్, మ్యాదరి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్టూనిస్ట్ కు ఘన సన్మానం

**టీ మీడియా, ఫిబ్రవరి 13, వనపర్తి బ్యూరో :**




జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ హైదరాబాద్, హాస్యానందం మాస పత్రిక సంయుక్తంగా గత నెలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వనపర్తి పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొండకింది శేషిరెడ్డి పాల్గొని విజేతగా నిలిచి క్యాష్ అవార్డును గెలుచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యను కీర్తిస్తూ వేసిన కార్టూనులు ఈ పోటీలలో ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. శ్రీత్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యాక్రమంలో నగదు పురస్కారం, జ్ఞాపిక కె వి రమణాచారి చేతుల మీదుగా అందుకొన్నట్లు ఆయన తెలిపారు. వనపర్తికి చెందిన కళాకారుడు ఈ సన్మానం గర్వించదగిన విషయం అని శేషిరెడ్డిని సాహితీ కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడు ఉపాధ్యాయులు భైరోజు చంద్రశేఖర, సేక్యా నాయక్ , విజయ భాస్కర్ రెడ్డి, బౌద్ధారెడ్డి, రాములు, డా.శ్యాంసుందర్, కురుమూర్తి, బక్కన్న, ఆయనను అభినందించి సన్మానించారు.



## జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 13,మక్తల్ :**
మఖ్తల్ నియోజకవర్గం నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సద్గురు శరణు శంకరసిద్దాలింగ మహారాజ్ జాతర మహోత్సవాల సందర్భంగా మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి విచ్చేశారు. వారికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి,అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని, శివపార్వతుల కళ్యాణంలో పాల్గొని, అనంతరం ఎమ్మెల్యే కు వేదాశీర్వచనం తీర్థప్రసాదాలతో ఆశీర్వదించి, శాలువాతో సత్కరించరు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ నాయకులు, రాంపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు, మఠం భక్తులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన జర్నలిజాన్ని పరిరక్షించాలి

**రాష్ట్ర టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**

**టీ మీడియా, ఫిబ్రవరి 13, వనపర్తి బ్యూరో :**



ప్రజల సంక్షేమమే లక్ష్యంగా విలువలతో కూడిన జర్నలిజాని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క జర్నలిస్టుపై ఉందని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా పరిధిలోని చిన్నంబావి మండల కేంద్రంలో టియుడబ్ల్యూజే ( ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వాస్తవ పరిస్థితులను సమాజానికి అందించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ పిల్లర్ గా ఉన్న జర్నలిజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా టియు డబ్ల్యూజె (ఐజెయూ) పనిచేస్తుందని అన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించడంలో, జర్నలిస్టులకు మెరుగైన వైద్యం అందించడంలో యూనియన్ ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద యూనియన్ గా టియుడబ్ల్యూజే కొనసాగుతుందని అన్నారు. ప్రతి జర్నలిస్టు యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఆపదలో ఉన్న అనేకమంది జర్నలిస్టులను అక్కున చేర్చుకున్న ఏకైక జర్నలిస్టు యూనియన్ గా ఐజేయు నిలిచిందని మధు గౌడ్ అన్నారు, స్వార్థం కోసం పనిచేసే యూనియన్ కాదని అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ఐజేయు జర్నలిస్టు యూనియన్ లో వేలాదిమంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ సబ్ కమిటీ మెంబర్ శ్రీనివాసరావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మాధవరావు, చిన్నంబాయి మండల సభ్యత్వ ఇన్చార్జి లట్టుపల్లి రవికాంత్, సీనియర్ జర్నలిస్టులు బి రాజు, విజయ్ కుమార్, , కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజు, సురేష్, వెంకటస్వామి, చిన్నంబావి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్, నాయకులు కిరణ్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ద్యారపోగు వెంకటేష్

**టీ మీడియా, ఫిబ్రవరి 13, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణం 21వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు గంధం చంద్రమ్మ గురువారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, వార్డు పెద్దలు కొండలయ్య , రత్నయ్య, జయరాజు అందరు కలిసి మరణించిన గంధం చంద్రమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## ఇసుక నిల్వలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

• అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు

**టీ మీడియా, ఫిబ్రవరి 13, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక నిల్వలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం పెబ్బేరు మండల పరిధిలోని రాంపురం గ్రామ పరిధిలో 4-5 చోట్ల అక్రమంగా డంపు చేసిన దాదాపు 400 ట్రాక్టర్ల ఇసుకను ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ తో కలిసి తనిఖీ సందర్భంగా గుర్తించారు.అక్రమ ఇసుక నిల్వలు ఉన్నాయని తెలిసిన సమాచారం మేరకు తనిఖీ కై వెళ్ళగా అక్రమ ఇసుక నిలువలను గుర్తించారు. అక్రమంగా డంపు చేసిన ఇసుకను వెంటనే సీజ్ చేయాలని, అక్రమంగా నిల్వలు చేసి అమ్ముకుంటున్న వారిని గుర్తించి కేసులు పెట్టాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ఓనర్లపై కేసులు నమోదు చేయాలని ఆర్డీవో కు సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెబ్బేరు ఎమ్మార్వో లక్ష్మి, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## చిన్నారెడ్డితో పుదుచ్చేరి మాజీ మంత్రి భేటీ

• వచ్చే ఏడాది జరుగనున్న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలపై చర్చ

**టీ మీడియా, ఫిబ్రవరి 13, వనపర్తి బ్యూరో :**



పుదుచ్చేరి రాష్ట్ర హెూం శాఖ మాజీ మంత్రి కంద స్వామి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తో గురువారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.గురువారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరిగిన ఈ భేటీలో పుదుచ్చేరి రాష్ట్రంలో వచ్చే సంవత్సరం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల అంశం చర్చకు వచ్చింది. కొన్నేళ్ల క్రితం పుదుచ్చేరి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా చిన్నారెడ్డి ఉన్న సమయంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పుదుచ్చేరి రాష్ట్రానికి చిన్నారెడ్డి సెంటిమెంట్ గా మారడంతో ఆ రాష్ట్ర మాజీ హెూం శాఖ మంత్రి కందస్వామి హైదరాబాద్ కు వచ్చి చిన్నారెడ్డి తో సమావేశమయ్యారు. పుదుచ్చేరి రాష్ట్రంలో పర్యటించాలని చిన్నారెడ్డిని కంద స్వామి ఆహ్వానించారు. పుదుచ్చేరిలో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కంద స్వామి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని కోరారు. త్వరలోనే పుదుచ్చేరి రాష్ట్ర పర్యటనకు వస్తానని చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. ఈ భేటీలో టిపిసిసి ఓబీసీ సెల్ సమన్వయకర్త విక్రమ్ యాదవ్ ఉన్నారు.

# లక్ష డిపాజిట్‌పై నెలకు రూ.20వేల వడ్డీ

**• నమ్మించి 270 కోట్లు దోచేశారు**



**టి మీడియా, ఫిబ్రవరి 13 , నారాయణ పేట :** డిపాజిట్లపై అధిక వడ్డీ పేరిట నమ్మించి మోసం చేసిన మరో ఘటన నారాయణ పేట జిల్లాలో వెలుగుచూసింది. దాదాపు రూ.270 కోట్లతో ఉడాయించిన నిందితుడు షేక్? సుభాని ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్? కావలిలో పోలీసుల చేతికి చిక్కాడు. మాటలే పెట్టుబడిగా మక్తల్, మాగనూరు, ఊట్కూరు, మరికల్, అమరచింత, ఆత్మకూరు మండలాల్లో అధిక వడ్డీలకు ఆశచూపి కోట్లలో జనం నుంచి డిపాజిట్లు సేకరించాడు. అతని విచారించిన పోలీసులు సంచలన విషయాలను వెల్లడించారు.లక్ష డిపాజిట్? చెస్తే రూ.20వేల వడ్డీ : బాధితులు తెలిపిన వివరాల ప్రకారం షేక్ సుభాని అనే వ్యక్తి 2019లో మక్తల్?కు వచ్చి చెప్పుల దుకాణం పెట్టారు. తర్వాత స్టాక్? మార్కెట్? పేరిట తరగతులు చెప్పడం ప్రారంభించాడు. అలా క్లాసులకు వచ్చే సామాన్యులను పరిచయం చేసుకుని వారిని నమ్మించి లక్ష డిపాజిట్? చేస్తే నెలకు రూ.20వేలు వస్తుందని చెప్పాడు. ఈ విషయం నమ్మిన కొంతమంది డిపాజిట్? చేశారు. వారికి కొన్ని రోజులపాటు వడ్డి చెల్లించి నమ్మకం కలిగేలా చేశాడు.ఇలా డిపాజిట్లు చేసిన వారిని ఏజెంట్లుగా నియమించుకుని వారు కొత్తవారిని చేర్చిన ప్రకారం లక్షకు రూ.10వేల కమిషన్ చెల్లించాడు. అలా కొందరు అధికారులు, నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు చేరారు. వారు కూడా ఏజెంట్లుగా మారారు. ప్రభుత్వ అధికారులే చెప్పే సరికి సామాన్యులు ఈజీగా నమ్మేసి డిపాజిట్లు చేయడం ప్రారంభించారు. అయితే ఇంకా ప్రజలను నమ్మించేందుకు మక్తల్?లో ప్లాట్లు కొనుగోలు చేసి కొంతమంది బినామీలపై రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం.

**రూ.270 కోట్ల లావాదేవీలు**

అలా 2021 వరకు తన అనుచరులు, ఏజెంట్ల ద్వార ఈ ప్రాంతంలో రూ.80కోట్లకు పైగా నగదు సేకరించి, అక్కడి నుంచి ఉడాయించాడు. తర్వాత గద్వాల పట్టణంలో నర్వ మండలం కల్వాకు చెందిన ఓ యువకుడి పేరిట కరెంటు ఖాతా తెరిచాడు. మైత్రీ ట్రేడర్స్ పేరిట కేంద్రాన్ని ఏర్పాటు చేశాడు. ఈ ఖాతా ద్వారా రూ.270 కోట్ల లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. రూ.20లక్షల ఓవర్ డ్రాఫ్ట్ తీసుకున్నట్లు సమాచారం.

**చట్టానికి చిక్కకుండా ముందుచూపు**

మరికల్, పరిసర గ్రామాల వారే సుమారు రూ.40 కోట్ల మేర మోసపోయారు. అనంతరం 2021లో ఆయన ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి అక్కడ ఇదే మోసానికి తెర లేపాడు. కాగా నెల్లూరు జిల్లా కావళిలో ఇదే మోసంతో పోలీసులకు దొరికిపోయాడు. చట్టానికి చిక్కకుండా ముందుచూపుతో ఎక్కడా తన బ్యాంకుఖాతా, చిరునామా, ఫొటోలు లేకుండా జాగ్రత్త పడ్డాడు. టీవీల్లో, పత్రికల్లో వార్తలు చూసిన ఈ ప్రాంతవాసులు కావలి వెళ్లి అక్కడి ఎమ్మెల్యేను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు.

**స్థానిక ఎమ్మెల్యేతో వేదన**

తాము కష్టపడి కూడబెట్టుకున్న సొమ్మును తీసుకుని మోసం చేశారని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి వద్ద వాపోయారు. టీ దుకాణం, బట్టలు దుకాణం నడిపే వారు సైతం డబ్బుపై ఆశతో సుభానీ వద్ద డబ్బు పెట్టామని తెలిపారు. షంషుద్దీన్ అనే వ్యక్తి రూ. 2లక్షలు, సాలం అనే వ్యాపారి రూ.78 లక్షలు, అయూబ్ రూ.30లక్షలు, విజయ్ కృష్ణ రూ. 30లక్షలు, ఇసాముద్దీన్ రూ. 6లక్షలు ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కకు మించి బాధితులు ఉన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసు

**• 31 మంది బెయిల్ పిటిషన్ల కొట్టివేత**



**టీ మీడియా, ఫిబ్రవరి 13,విజయవాడ :** కృష్ణా జిల్లా గన్నవరం తెలుగుదేశం కార్యాలయంపై దాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. 31 మంది నిందితుల బెయిల్ పిటిషన్?ను కొట్టివేస్తూ విజయవాడ కోర్టు తీర్పు వెల్లడించింది. అయితే ప్రస్తుతం జైలులో ఉన్న మన్నే సుందరరావు అనే నిందితుడికి అనారోగ్యం నేపథ్యంలో షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది.అయితే వైఎస్సార్సీపీ హయాంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై వల్లభనేని వంశీ అనుచరులు దాడికి పాల్పడ్డారు. కార్యాలయం ఆవరణలోని కారుకు నిప్పంటించారు. అలాగే కార్యాలయంలోని సామగ్రిని ధ్వంసం చేశారు. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని సైతం బెదిరించి గాయపర్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో వల్లభనేని వంశీ నేరుగా పాల్గొనకపోయినా, ఎమ్మెల్యే హోదాలో ఆయన ప్రోద్బలంతోనే వైఎస్సార్సీపీ మూకలు విధ్వంసం సృష్టించాయనే ఆరోపణలు ఉన్నాయి. మొన్నటి వరకూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండడం, దాదాపుగా వల్లభనేని వంశీ సొంత మనుషులుగా చెలామణి అయిన పోలీసులే కీలక స్థానాల్లో ఉండడంతో ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ఎన్టీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వల్లభనేని వంశీ అరాచకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడికి కారకులపై చర్యలు చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం నిందితులుగా ఉన్న 31 మంది బెయిల్ పిటిషన్? కోసం ప్రయత్నించగా విజయవాడ కోర్టు కొట్టివేసింది.

# 9 ఏళ్ల నిరీక్షణకు తెర

## రేషన్ కార్డుల్లోకి కుటుంబ సభ్యుల పేర్లు

## 12.07 లక్షల కుటుంబాల నుంచి దరఖాస్తులు



**టి మీడియా, ఫిబ్రవరి 13 , హైదరాబాద్ బ్యూరో** : తొమ్మిదేళ్ల నిరీక్షణకు తెరపడింది. పలు రేషన్ కార్డుల్లో తల్లిదండ్రులతో పాటు పిల్లల పేర్లూ చేరుతున్నాయి. పుట్టింటి కార్డుల్లో తొలగించిన మహిళల పేర్లు, అత్తారింటి [illegible] నమోదవుతున్నాయి. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో అర్హులైన కుటుంబ సభ్యుల పేర్లను పౌర సరఫరాల శాఖ చేర్చుతుంది. మొత్తం 12.07 లక్షల కుటుంబాల నుంచి దరఖాస్తులు రాగా, 6.70 లక్షల కుటుంబాలు అర్హమైనవిగా ప్రాథమికంగా అధికారులు గుర్తించినట్లు సమాచారం. కొత్తగా 18.01 లక్షల మంది పేర్లు చేర్చాలని వినతులు రాగా, వారిలో 11.50 లక్షల మందిని ప్రాథమికంగా అర్హులుగా గుర్తించారు. ఫిబ్రవరి తొలి వారం ఆఖరు వరకు 1.30 లక్షల మందిని రేషన్ ?కార్డుల్లో కొత్త లబ్ధిదారులుగా గుర్తించారు. 1,02,688 కార్డుల్లో వీరి పేర్లు చేర్చారు. మిగిలిన అర్హుల వివరాలను మళ్లీ పరిశీలిస్తున్నట్లు సమాచారం.అనుమతి ఇవ్వకపోవడంతో : కొన్ని కుటుంబాల్లో రేషన్ కార్డుల్లో తల్లిదండ్రుల పేర్లే ఉండి, పిల్లల పేర్లు లేకపోవడంతో ఇన్నాళ్లూ వారికి రేషన్ సరకులు పంపిణీ కాలేదు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరినా రేషన్ కార్డులో పేరు లేకపోవడంతో ఆరోగ్యశ్రీ పథకమూ అందలేదు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డుల్లో పేర్లు లేనివారు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్నారు. పాత కార్డుల్లో అదనంగా కుటుంబ సభ్యుల పేర్లను చివరిసారిగా 2016లో చేర్చారు. ఆ తర్వాత మీ-సేవా ద్వారా దరఖాస్తుల్ని స్వీకరించినప్పటికీ గత ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో ఇన్నేళ్లుగా వాటిని పరిశీలించలేదు.

కుటుంబ సభ్యుల పేర్లు చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకోవడంతో అర్హులకు ప్రయోజనం కలుగుతోంది. ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురి పేర్లను చేర్చాలని దరఖాస్తులు అందాయి. అయితే కొత్తగా చేర్చిన లబ్ధిదారుల సంఖ్యను పరిశీలిస్తే ప్రస్తుతానికి సగటున ఒక్కొక్కరినే లబ్ధిదారుగా చేర్చినట్లు తెలుస్తోంది. అదనంగా 1.03 లక్షల మందికి రేషన్ ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై ఏడాదికి రూ.31.36 కోట్ల భారం పడుతుందని పౌర సరఫరాల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. 1.03 లక్షల మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నారు. రెండు రకాలుగా పరిశీలన : దరఖాస్తుల్ని రెండు రకాలుగా పరిశీలిస్తున్నట్లు పౌర సరఫరాల శాఖ వర్గాల సమాచారం. తొలుత దరఖాస్తులోని ఆధార్ సంఖ్య సరిగా ఉందా, లేదా? అన్నది చూస్తున్నారు. ఆ తర్వాత ఆయా పేర్లు ఇంకెక్కడైనా రేషన్ కార్డుల్లో ఉన్నాయా అని ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా పరిశీలిస్తున్నారు.

# విరుచుకుపడ్డ హైడ్రా

## -మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కూల్చివేతలు

## - ప్రకృతి రిసార్ట్స్?, కన్వెన్షన్? నేలమట్టం



**టి మీడియా, ఫిబ్రవరి 13 , హైదరాబాద్ బ్యూరో :** : ఇన్ని రోజులు అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై దృష్టి సారించిన హైడ్రా ఇక నుంచి అనుమతులు లేకుండా ఉన్న హోర్డింగ్స్?పై కూడా దృష్టి సారించింది. గ్రేటర్ పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్స్?ను తొలగించాలని ఆదేశించింది. ఈ మేరకు యాడ్ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్ హోర్డింగ్స్ తొలగించాలని సూచించినా వినిపించుకోని ఏజెన్సీలపై మండిపడ్డారు.

**వాటిని తొలగించాలని ఆదేశం**

ఇప్పటికే ఇలా అనుమతులు లేకుండా శంషాబాద్, కొత్వాల్ గూడ, నార్సింగి, తొండుపల్లి, గొల్లపల్లి రోడ్డు, తెల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న 53 భారీ హోర్డింగ్స్?ను హైడ్రా తొలగించింది. 35 యూనిపోర్స్, 4 యూనిస్ట్రక్షర్స్, ఇళ్లపై ఏర్పాటు చేసిన 14 హోర్డింగ్స్?ను తొలగించినట్లు హైడ్రా వెల్లడించింది. అనుమతులు ఉన్న హోర్డింగ్స్?ను తొలగించమని స్పష్టం చేసిన రంగనాథ్, అనధికారికంగా ఏర్పాటు చేసిన వాటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రకృతి రిసార్ట్స్, కన్వెన్షన్ నేలమట్టం**

మరోవైపు చెరువుల ఎఫ్?టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణలపై హైడ్రా బుల్డోజర్లు వేగం పెంచాయి. నిన్నటి వరకు చిన్న చిన్న రేకుల షెడ్లను కూల్చివేసిన హైడ్రా, తాజాగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దేవరయంజాల్ గ్రామంలోని కోమటికుంట చెరువు ఎఫ్?టీఎల్ పరిధిలో నిర్మించిన ప్రకృతి రిసార్ట్స్, ప్రకృతి కన్వెన్షన్?ను నేలమట్టం చేసింది. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారని దేవరయంజాల్ గ్రామస్థులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ప్రకృతి రిసార్ట్స్ యజమానులు నోటీసులు ఇచ్చింది.

**సమయం గడిచినా తొలగించకపోవడంతో**

హైడ్రా నోటీసులను సవాల్ చేస్తూ ప్రకృతి రిసార్ట్స్ ప్రతినిధులు హైకోర్టును ఆశ్రయించారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు ఇచ్చిన నివేదికలను పరిశీలించిన కోర్టుకోమటికుంట ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలను కూల్చివేయాలని హైడ్రాను ఆదేశించింది. 30 రోజుల సమయం కావాలని, తామే తొలగించుకుంటామని ప్రకృతి రిసార్ట్స్ ప్రతినిధులు హైకోర్టుకు తెలిపారు. 30 రోజులు గడిచినా అక్రమ నిర్మాణాలు తొలగించకపోవడంతో రంగంలోకి దిగిన హైడ్రా ప్రకృతి రిసార్ట్స్, ప్రకృతి కన్వెన్షన్?ను కూల్చివేసింది

# పాక్ కవ్వింపు చర్యలకు భారత్ చెక్

## తిప్పికొట్టిన భారత్‌సైన్యం




**టి మీడియా, ఫిబ్రవరి 13 ,ఢిల్లీబ్యూరో :** పాకిస్థాన్ మరోసారి భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి సరిహద్దుల్లోని నియంత్రణ రేఖ వెంబడి కాల్పులకు దిగింది. దీంతో అప్రమత్తమైన భారత బలగాలు శత్రువులకు దీటుగా బదులిచ్చింది. ఈ ఘటనలో దాయాది సైన్యం వైపు భారీగా ప్రాణనష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.జమ్ముకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలోని కృష్ణ ఘాటి సెక్టార్‌లో బుధవారం రాత్రి అనూహ్యంగా పాక్ సైన్యం కాల్పులకు దిగింది. నియంత్రణ రేఖ వెంబడి తార్కుండి ప్రాంతంలో ఉన్న భారత ఫార్వర్డ్ పోస్ట్‌పై పాక్ రేంజర్లు కాల్పులు జరిపాయి. ప్రశాతంగా ఉన్న సమయంలో పాక్ వైపు నుంచి కాల్పులు జరగడం వల్ల భారత సైన్యం పొరుగుదేశంపై విరుచుకుపడింది. పాక్ రేంజర్లపై తూటాల వర్షం కురిపించింది. ఈ కాల్పుల్లో పాక్ సైన్యం వైపు భారీగానే ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం. మృతుల సంఖ్య వివరాలు స్పష్టంగా తెలియలేదు. అయితే, ఈ సమాచారాన్ని భారత సైన్యం ఇంకా ధ్రువీకరించలేదు.కాల్పుల విరమణ ఉల్లంఘనకు సంబంధించి ఈ ఏడాదిలో జరిగిన ఇదే తొలి ఘటన. గత కొన్ని రోజులుగా వివిధ మార్గాల్లో పాకిస్థాన్ కవ్వింపులకు పాల్పడుతూనే ఉంది. ఫిబ్రవరి 4, 5 తేదీల మధ్య అర్ధరాత్రి కొందరు చొరబాటుదారులు భారత భూభాగంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, భారత సైన్యం వారిపై కాల్పులు జరిపింది. ఈ ఘటనలో ఏడుగురు హతమవ్వగా, వారిలో కొందరు పాక్ భద్రతా సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 8న రాజౌరీ సెక్టార్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక సైనికుడికి గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం భారత సైన్యానికి చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ ఒకరు ల్యాండ్‌మైన్‌పై అనుకోకుండా అడుగు పెట్టి స్వల్పంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. గాయపడిన అధికారిని సైనిక ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు.

వారం రోజులుగా సరిహద్దు వెంబడి శత్రుదేశ కార్యకలాపాలు పెరగడం వల్ల నియంత్రణ రేఖ వెంబడి పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 10న జమ్ముకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్, లెఫ్టినెంట్ జనరల్ నవీన్ సచ్దేవా, రాజౌరి జిల్లాలోని నియంత్రణ రేఖ వెంబడి పరిస్థితులను సమీక్షించారు. నియంత్రణ రేఖ వెంబడి అప్రమత్తంగా ఉంటూ శత్రువులపై కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.

# పోక్సో కేసులో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు

## -జడ్జిపైకి చెప్పు విసిరిన నిందితుడు



**టీ మీడియా, ఫిబ్రవరి 13,రంగారెడ్డి:** ఓ కేసులో నిందితుడిగా నిర్ధారనైన వ్యక్తికి కోర్టు తీర్పు వెలువరించింది. జీవిత ఖైదు విధిస్తూ తుది తీర్పు ఇచ్చింది. అయితే తాను నిర్దోషినని, జడ్జితో మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని నిందితుడు కోర్టులో హల్‌చల్ చేశాడు. ఈ క్రమంలో జడ్జి వద్దకు పరిగెత్తకుంటూ వెళ్లిన నిందితుడు.. ఏకంగా జడ్జిపైకే చెప్పు విసిరాడు. ఈ షాకింగ్ ఘటన తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా కోర్టులో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..
రంగారెడ్డి జిల్లా కోర్టులో ఎస్సీ, ఎస్టీ కోర్టులో పోక్సో కేసులో నేరస్తుడికి జడ్జి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించారు. దీంతో ఆగ్రహానికి గురైన నేరస్తుడు న్యాయమూర్తి పట్ల దురుసుగా ప్రవర్తించాడు. రంగారెడ్డి ఫోక్స్ కోర్టు న్యాయమూర్తిపై ఏకంగా ముద్దాయి చెప్పు విసిరాడు. తీర్పు అనంతరం తన బాధ జడ్జితో చెప్పుకోవాలంటూ జడ్జి వద్దకు పరుగు తీశాడు. అనంతరం తన కాలి చెప్పు తీసి జడ్జిపైకి విసిరాడు.ఫోక్సో కేసులో ముద్దాయిగా ప్రకటించడంతో జీర్ణించుకోలేకపోయిన నిందితుడు న్యాయమూర్తిపై దాడికి యత్నించాడు. ఈ క్రమంలో జడ్జిపైకే చెప్పు విసిరాడు. దీంతో రంగారెడ్డి జిల్లా కోర్టులో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో షాకైన కోర్టులో ఉన్న న్యాయవాదులు నేరస్తుడిని పట్టుకుని చితకబాది, అనంతరం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ

## - రైల్వేకు రూ.5,337 కోట్లు -

## -రాజ్యసభలో వివరణ ఇచ్చిన ఆర్థిక మంత్రి



**టి మీడియా, ఫిబ్రవరి 13 ,ఢిల్లీబ్యూరో:** కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రంపై వివక్ష చూపట్లేదని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్?లో స్పష్టం చేశారు. బడ్జెట్‌లో ఏ ఒక్క రాష్ట్రానికి పెద్దపీట వేయట్లేదని తెలిపారు. బడ్జెట్‌కు ముందు అన్ని రాష్ట్రాలను సంప్రదిస్తున్నామని రాజ్యసభలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సభ్యులకు వివరణ ఇచ్చారు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో సుదీర్ఘంగా చర్చిస్తున్నామని, పీఎం గతిశక్తి ద్వారా రాష్ట్రాల మధ్య అసమానతల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**అప్పులపై కేంద్రమంత్రి ఆందోళన**

బీజేపీ పాలిత రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇస్తున్నామనడం సరికాదన్న నిర్మలా సీతారామన్, తన ప్రసంగాన్ని అడ్డుకున్న తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలను ఉద్దేశించి లెక్కలతో సహా తెలంగాణకు నిధుల కేటాయింపులను ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణ అప్పుల్లో కూరుకుపోయిన విషయం వాస్తవమని, ఎన్ని చర్యలు చేపట్టినా అప్పుల్లో కూరుకుపోతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.విభజన హామీల కింద తెలంగాణలో వెనుకబడిన 9 జిల్లాలకు రూ.2,700 కోట్లు ఇచ్చినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ మెదక్ నుంచి ప్రాతినిధ్యం వహించారని గుర్తుచేశారు. అయినా కూడా మెదక్ జిల్లాలో మొదటి రైల్వేస్టేషన్‌ను మోదీ సర్కారే ఇచ్చిందన్నారు.
రాష్ట్ర విభజన జరిగినప్పుడు తెలంగాణ మిగులు బడ్జెట్?గా ఉంది. ఈ రోజు అప్పుల్లో కూరుకుపోయిన విషయం వాస్తవం.కేంద్రం ఎన్ని చర్యలు చేపట్టినా తెలంగాణ అప్పుల్లో కూరుకుపోతోంది. అప్పుల విషయంలో ఏ పార్టీని నిందించట్లేదు. తెలంగాణకు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మంజూరు చేశాం.మెదక్ జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ నోడల్ పాయింట్ ఇచ్చాం" -నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక మంత్రి

**తెలంగాణకు మంజూరు చేసినవి**

తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను, ప్రయోజనాలను రాజ్యసభలో లెక్కలతో సహా వెల్లడించారు. రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ, నిజామాబాద్?లో పసుపు బోర్డు, వరంగల్?లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, మెదక్ జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ నోడల్ పాయింట్, ములుగులో సమ్మక్క-సారక్క గిరిజన వర్సిటీ, బీబీనగర్‌లో ఎయిమ్స్ ఆసుపత్రి లాంటివి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.
**రైల్వేపై ప్రత్యేకం :** 2014 నుంచి తెలంగాణలో 2,605 కిలో మీటర్ల మేర హైవేల నిర్మాణం చేపట్టామన్నారు. భారత్‌మాల కింద 4 గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు నిర్మించామని, ఈ ఏడాది తెలంగాణలో రైల్వేకు రూ.5,337 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఎర్రుపాలెం-నంబూరు, మల్కన్‌గిరి-పాండురంగాపురం మధ్య కొత్త రైల్వేలైన్లు మంజూరుతో సహా, తెలంగాణకు ఐదు వందేభారత్ రైళ్లు ఇచ్చామన్నారు. 2014 నుంచి 753 కిలో మీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌లు నిర్మించినట్లు తెలిపారు.

**40 స్టేషన్ల ఆధునీకరణ**

తెలంగాణలో అమృత్? భారత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. పీఎం ఆవాస్ యోజన పథకంలో పట్టణాల్లో 2 లక్షల ఇళ్లు, స్వచ్ఛభారత్ కింద 31 లక్షల మరుగుదొడ్లను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఇవే కాకుండా ప్రజలకు తాగునీరు అందించాలని జల్‌జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్లా కనెక్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. 82 లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు ఇచ్చామని నిర్మలా సీతారామన్ తెలిపారు